ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 05 డిసెంబర్ 2024 , పేజీలు 07


## తిర్యానీ అడవి శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వన్యప్రాణి పరిరక్షణ దినోత్సవం

**తిర్యాని, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**



తిర్యాని మండల కేంద్రంలో బుధవారం తిర్యాని అడవి శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వన్యప్రాన్ని పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక అడవి శాఖ కార్యాలయం నుండి కొమరం భీమ్ చౌరస్తా వరకు అక్కడినుండి గిన్నె దారి రేంజ్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తిర్యాని మరియు గిన్నె దారి రేంజ్ ఇంచార్జ్ సరోజ రాణి మాట్లాడుతూ ప్రపంచ వన్యప్రాణి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. వన్యప్రాణి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు అడవి అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. తిర్యాణి మండలంలో ఎలాంటి పులి భయంలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఇక్బాల్ మై మోదుద్దీన్ సెక్షన్ ఆఫీసర్ ఆత్రం రవీందర్, భీమ్లా నాయక్, ఉజ్వల్ ప్రసాద్, శ్రీనివాస్, భీమ్రావు అడవి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువ వికాసంతో
# నిరుద్యోగ యువతకు ఉపాధి



- గ్రూప్-4 ద్వారా జిల్లాలో 316 మంది అభ్యర్థులు అర్హత సాధించారు
- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం యువ వికాసం పథకం ద్వారా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సభకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి



కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లులతో కలిసి జిల్లాలో గ్రూప్-4లో అర్హత పొందిన అభ్యర్థులతో జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా

ఫోటో రవీందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్,

కార్యాలయాల భవన సముదాయం నుండి బస్సులలో బయలుదేరారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం యువవికాసం పథకంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా చేపట్టిన గ్రూప్-4ద్వారా జిల్లాలో316 మంది అభ్యర్థులు అర్హత సాధించారని తెలిపారు. అర్హత పొందిన అభ్యర్థులకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగనున్న సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాలుఅందించడం జరుగుతుందని ,జిల్లా నుండి 7 బస్సులు ఏర్పాటుచేసి అభ్యర్థులతో హాజరవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రూప్-4 అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షను
# సమర్థవంతంగా నిర్వహించాలి

- పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
- ముఖ్య పర్యవేక్షకులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు
- అధికారులు,సిబ్బంది పరీక్ష నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌రు.

2 లో




## మత్తు పదార్థాలకు
# యువత బానిసలు కావొద్దు

**-డాక్టర్ సాప పండరి**

2 లో



# బెజ్జూర్ లో సబ్ కలెక్టర్ పర్యటన

**బెజ్జూర్,డిసెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్:**



బెజ్జూర్ మండలంలో బుధవారం సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్ల పర్యటించారు.ఈ సందర్భంగా బారేగుడ,బెజ్జూర్ లోని,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న సర్వే డేటా ఎంట్రీని పరిశీలించి నిర్ణీత గడువులోపు పూర్తిచేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు.తదనంతరం కేజీబీవీ,ఆశ్రమ పాఠశాలలను సందర్శించి వంటగదులను,త్రాగు నీటిని పరిశీలించారు.పిల్లలకు నాణ్యత గల ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట తహసీల్దార్ భూమేశ్వర్,ఎంపీడీఓ శంకర్ వున్నారు.

## రైతులు సన్నరకం ధాన్యాన్ని
# కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

రైతులు సన్నరకం ధాన్యాన్ని జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామంలో గల రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు.



నిబంధనల ప్రకారం తాలు, దుమ్ము లేకుండా ధాన్యాన్ని ఆరబెట్టి ప్రేమ శాతం లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, త్రాగునీరు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లను కొరత లేకుండా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ మోహన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆరోగ్యం పట్ల
# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలి
- హాజరు శాతం పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలి
- విద్యార్థుల హాజరుపై తల్లిదండ్రులకు సమాచారం అందించాలి
- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

2 లో



గ్రూప్-2 పరీక్షను

## సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరిధిలో ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రీజనల్ కో- ఆర్డినేటర్లు, ఎ.ఆర్.సి.లు,సి.ఎస్.లు,ఎ.సి.ఎస్.లు,పరిశీలకులు,రూట్ అధికారులకు గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 15,16 తేదీలలో జరుగనున్న గ్రూప్-2 పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని,తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్య పర్యవేక్షకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, సూపర్వైజర్లు, శాఖ అధికారులు, ఇన్విజిలేటర్లు ఇతర సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య, పోలీసు సిబ్బంది, త్రాగునీరు, మూత్రశాలలు, కనీస వసతులు కల్పించడం జరుగుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా సౌకర్యాలు కల్పించడంతో పాటు విస్తృత స్థాయి. ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు,సిబ్బంది పరీక్ష నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత బానిసలు కావొద్దు

**-డాక్టర్ సాప పండరి**

**నర్సాపూర్(జి),డిసెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,ఇప్పటి నుండే వ్యసనాలను అలవాటు చేసుకోవద్దని, గంజాయి, సిగరెట్, గుట్కా,తంబాకు, కొకైన్, వైట్నర్,వైన్ వంటి వ్యసనాలకు బానిసై వారి జీవితాలను చీకటి చేసుకోవద్దని సూచించారు.అలాగే క్రమశిక్షణతో వినయ విధేయతలతో గురువులు చెప్పినటువంటి విషయాలను చక్కగా విని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు.అనంతరం జిల్లా డైరెక్టర్ ఠాగూర్ దత్తు సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ రాహిత్యంగా నడుచుకున్నట్లయితే జీవితం నాశనమవుతుందని, కాబట్టి పెద్దలను గౌరవిస్తూ వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు.భైంసా మండలం మాటేగాం గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మణరావు పటేల్ విద్యార్థులకు పద్యాల రూపంలో,కవిత్వాల రూపంలో ఉత్తమమైన జీవన విధానాన్ని తెలియజేశారు.లక్ష్యసాధన దిశలో ప్రయాణించి తల్లిదండ్రులకు,గురువులకు పేరు తీసుకురావాలని తెలియజేశారు.అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలి గుండా విద్యార్థుల చేత మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులకు"మాదకద్రవ్యాల నిర్మూలన- ఆత్మహత్యలను నిర్మూలిద్దాం"అనే అంశముపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి జె.హర్షిక(10వతరగతి),ద్వితీయ బహుమతి ఆర్.తులసిరామ్(10వ తరగతి),తృతీయ బహుమతి ఎం.జ్యోత్స్న బహుమతులు గెలుచుకోగా, పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాక బహుమతులు అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు మాట్లాడుతూ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పండరి, వారి ప్రతినిధులు తమ పాఠశాలను ఎన్నుకొని విద్యార్థులకు మత్తు పానీయాల గురించి,వాటి వల్ల వచ్చే అనర్థాల గురించి వివరించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అనంతం మండల ఎస్సై హన్మండ్లు మాట్లాడుతూ సోషల్ జస్టిస్ ద్వారా విద్యార్థులకు మాదక ద్రవ్యాల పైన అవగాహన కల్పించిన సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ



**చింతలమానేపల్లి, డిసెంబర్4,సూర్యమేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని బాలాజీ అనుకోడా రైతు వేదికలో బుధవారం 78 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విటల్. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతలమానేపల్లి మండలంను అభివృద్ధి పథంలో నడిపిస్తానని కళ్యాణ లక్ష్మి పథకం ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా అమలు చేస్తున్నామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో దిందా, శివపల్లి, గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు తీసుకొచ్చి హై లెవెల్ బ్రిడ్జిలు, బాబా సాగర్ యొక్క బ్రిడ్జిని తొందరలోనే పూర్తి చేసి నిర్మించేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి రోడ్లు ను మంజూరు చేస్తామని సిర్పూర్ నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తీసుకొని పనిచేస్తానని, రోడ్ల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం ఐదున్నర కోట్లు మంజూరు చేసిందని, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కొరకు 12 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందని, ప్రధానమంత్రి వద్ద జాతీయ రహదారి లింకు రోడ్ల కొరకు ప్రతిపాదన చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తే సగం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే హరీష్ బాబు అన్నారు. ఎమ్మెల్సీ దండే విటల్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి నిరుపేదలకు వరముల ముఖ్యమంత్రి చేపట్టారని అందరూ దీనిని ఉపయోగించుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే గ్రామాల్లో రోడ్లు, ప్రభుత్వ భవన నిర్మాణాలు మరెన్నో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ రోజును అధికారికంగా నిర్వహించేలా తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడతామని ఆరె కులస్తులకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునవర్ షరీఫ్, ఆర్ఐ జాఫర్ అహ్మద్, మాజీ ఎంపీపీలు డుబ్బుల నానయ్య, విశ్వనాథ్, మాజీ జిల్లా చైర్మన్ చిడెం గణపతి, పలు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, ఎస్సై ఇస్లావత్ నరేష్, బిజెపి మండల అధ్యక్షులు ధోని శ్రీశైలం, బిజెపి సీనియర్ నాయకులు ఏలుముల మల్లయ్య, తుకారం, మాజీ ఎంపీటీసీలు రోజా సుధాకర్, బింకరి నారాయణ, సహకార వైస్ చైర్మన్ మారుతి, మాజీ సర్పంచ్ సుశీల్ మండల్, యువ నాయకులు దేశముక్ భద్రేశ్వర్, చౌదరి నవీన్, కొంపరి సాయి కృష్ణ, బిజెపి-కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**




**రెబ్బెన,04 డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి గదులు, వంటశాల, నిత్యావసర సరుకుల నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న విద్య బోధన, ఆహార నాణ్యత పై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. పాఠశాల పరిధిలోని బడి వయసు పిల్లలు,మధ్యలో బడి మానేసిన వారు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని, హాజరు శాతం పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల హాజరుపై తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులను వినియోగించాలని తెలిపారు. బాలికల సౌకర్యం కోసం మూత్రశాలలు త్వరగా నిర్మించాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సేకరించిన సమాచారాన్ని పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ మోహన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శిశు మందిర్ పాఠశాల

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**భైంసా టౌన్,డిసెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ సుభద్ర నిలయం పాఠశాలలోని విద్యార్థులకు గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు వారి వయసుకు సరిపడా ఎత్తు,బరువు ఉన్నారో లేదో అని తెలుసుకునే బి.ఎం.ఐ పరీక్షలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవేందర్,ఇంగ్లీష్ మీడియం అకాడమీక్ ఇంచార్జి సట్ల పోతన్న,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## నిర్మల్ జిల్లాలో ఏసీబీ దాడులు



**నిర్మల్ డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఎడి శ్రీనివాస్ పట్టుబడ్డారు.నవంబర్ నెలలో మూడు కీలక ఏసీబీ దాడులు నిర్మల్ జిల్లా కేంద్రంలో అవినీతి కార్యకలాపాలపై ఏసీబీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా, బుధవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎడి శ్రీనివాస్ రూ. 7,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ ఘటన జిల్లా కేంద్రంలో అవినీతి నివారణ చర్యలపై ప్రశ్నలు వేస్తోంది.గత నెలలో కూడా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మూడు ఘటనలు నమోదయ్యాయి. నవంబర్ 13న, నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ షాకీర్ ఖాన్ రూ. 15,000 లంచం తీసుకుంటూ పట్టుబడగా, ల్యాండ్ అండ్ సర్వే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ జగదీష్, అటెండర్ ప్రశాంత్ లు రూ. 10,000 తీసుకుంటూ దొరికిపోయారు.ఈ సంఘటనలతో సంబంధించి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఏసీబీ వరుస దాడులు నిర్వహిస్తున్నా, అధికారుల తీరు మారడం లేదు. ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి, అని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు

## షార్ట్ సర్క్యూర్‌తో
# దగ్ధమైన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

చింతలమానేపల్లి,డిసెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్


మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన గుర్లే ప్రభాకర్ ఇల్లు, పత్తి వారం రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు వారి నివాసానికి వెళ్లి కాలి బూడిదైన ఇంటిని, పత్తిని పరిశీలించి వారిని పరామర్శించి ప్రభుత్వం తరపున నష్ట పరిహారం అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా ఇదే గ్రామానికి చెందిన బోయిరే భీమయ్య కుమారుడు నరేష్ నిన్న పరమపదించడంతో బుధవారం సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ జడ్పీటిసి ఎల్ములే మల్లయ్య, తుకారాం, పవన్, నవీన్, రాజన్న, భీమయ్య, జనర్ధాన్, సందీప్ ఉన్నారు.



## అటవీశాఖ కార్యాలయంలో
# అవగాహన సదస్సు కార్యక్రమం

ఇచ్చోడ,డిసెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్ :

మండల కేంద్రంలో స్థానిక అటవీశాఖ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా ఎఫ్.ఆర్.ఓ ఆధ్వర్యంలో ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని... అడవిలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు.అడవికి నిప్పు మానవాళి మానగడకు పెను ముప్పు అడవులను అగ్నిబారి నుండి కాపాడుదాం పర్యావరణన్ని కాపడలంటూ విద్యార్థులకు అవగాహన కల్పించిన అటవీశాఖ అధికారులు ప్రజాపాలన దినోత్సవాన్ని, మరియు వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక అటవీశాఖ కార్యాలయం సమావేశం నిర్వహించారు, ఈసందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పుండలిక్ మాట్లాడుతూ రోజురోజుకి అంతరించి పోతున్న అటవీ సంపదను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వన్య ప్రాణులను కూడా సంరక్షించాలని కోరారు. వున్యప్రనులవల్ల ఏమైనా నష్టం జరిగితే దానికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. వాణ్యప్రనులకు ఇలాంటి హనీ తలపెట్టకుండ చూడవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో ఏవో ప్రేమలత, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ మహాజన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, విద్యార్థిని,విద్యార్థులు,బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



## పురుగుల అన్నం,పరిసరాల అపరిశుభ్రత
# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గురుకులాలలో విద్యార్థుల మరణాలు
## - బీఆర్ఎస్వీ నాయకులు

తిర్యాని, డిసెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్

పురుగుల అన్నం- పరిసరాల అపరిశుభ్రత- ఉన్నత ప్రభుత్వ నిర్లక్ష్యం తోనే గురుకులాలో మరియు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అస్వస్థకు గురై మృత్యువాత పడుతున్నారని



భారతీయ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగ నాయకులు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గురుకుల బాట ఇంచార్జ్ ఎండి ముస్తఫా అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలతో పాటు చింతపల్లి లో గల గురుకుల బాలికల పాఠశాల, చెలిమెల ఆశ్రమ బాలికల పాఠశాలల వసతులను పరిశీలించారు.



మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలలో పురుగుల అన్నం అపరిశుభ్రత కూరగాయలు దర్శనం ఇవ్వగా గురుకుల పాఠశాలలో పరిసరాల అపరిశుభ్రత మరియు నాణ్యత లోపాన్ని గమనించారు. అనంతరం చెలిమెల ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలకు వెళ్లేసరికి తిర్యాని పోలీసులు వీరిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి మరియు పోలీసులకు వ్యతిరేక నినాదాలను చేశారు అనంతరం బీఆర్ఎస్వీ కొమురం భీం జిల్లా గురుకులం బాట ఇంచార్జ్ ఎండి ముస్తఫా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ ఆదేశానుసారం మండలంలో గురుకుల బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్



ప్రభుత్వం హయాంలో గురుకులాలతో పాటు ఆశ్రమ పాఠశాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులంతా ప్రశాంతమైన వాతావరణం లో విద్యను అభ్యసించే వారిని తెలిపారు. ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో విద్యార్థుల మరణాలను శాసిస్తున్నారని, తెలిపారు. వాంకిడి మండలంలో మృతి చెందిన విద్యార్థిని శైలజ మృతియ్యే దీనికి సాక్షమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గురుకులాల్లో సీటు పొందడానికి విద్యార్థుల, తల్లిదండ్రులు ఎమ్మెల్యేలు మంత్రుల చేత సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్ లకు చెప్పించుకునేవారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆస్పత్రిలో బెడ్డు కోసం పైరవీలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ గురుకులాల్లో



,ఆశ్రమ పాఠశాలలో వసతుల కొరత ఉందని ప్రభుత్వం కాదన్నా, పోలీసులు అడ్డుకున్న తమ పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మర్సకోల శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి వెడ్మ, కమల, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ గుణవంత్ రావు, మాజీ సర్పంచ్ బాధిరావు, మధుకర్ మాజీ ఉప సర్పంచ్ తోట లచ్చన్న ముక్కెర సరిత, కట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం రాజయ్య, పొలాస రమేష్, యువ నాయకులు తల్ల హరీష్ గౌడ్, బీఆర్ఎస్వీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు
# సైబర్ నేరాలపై
## అవగాహన కార్యక్రమం

భైంసా రూరల్,డిసెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు తెలంగాణ రైసింగ్ వన్ ను మంగళవారం భైంసా మండలం మాటేగాం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భైంసా గ్రామీణ సీఐ నైలు పాల్గొని సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేగాకుండా అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే వ్యక్తిగత సమాచారం లేదా బ్యాంకు వివరాలను తెలియపరచరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి,రమేష్ రెడ్డి,ఎం. రవి,అరుణ,జాదవ్ రవి,జి.భూమేష్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.






## అడవుల సంరక్షణ
# అందరి బాధ్యత
## - ఎఫ్ఆర్ఓ మజారోద్దీన్

కెరమెరి, సూర్యమేజర్ న్యూస్

అడవుల సంరక్షణ అందరి బాధ్యతని ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిష ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రపంచ పర్యావరణ సంరక్షణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అటవి జంతువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు అటవీ జంతువుల పరిరక్షణ పై అవగాహన కల్పించారు. అడవుల సంరక్షణకు ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా అక్రమంగా కలప తరలిస్తే అటవి అధికారులకు తెలియజేయాలన్నారు. అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టకూడదని అది పర్యావరణానికి ముప్పు కలిగిస్తుందని అన్నారు. అటవీ జంతువుల సంరక్షణ వల్ల పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### ఆర్థిక సాయం
## అందజేసిన యూత్ సభ్యులు

**చింతలమానేపల్లి,డిసెంబర్4,సూర్య మేజర్ న్యూస్**

మండలం డబ్బా ఎక్స్ రోడ్ దరంపల్లి గ్రామానికి చెందిన నాగరాజ్ ఆటో డ్రైవర్ తండ్రి యాటకారి శంకర్ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. నిరుపేద కుటుంబంలో జన్మించిన శంకర్ రోజు కూలీ పని చేసి వచ్చిన కూలి డబ్బులతో జీవనం గడిపే వారు అంతలోనే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ క్రమంలో మృతుని కుటుంబాన్ని ఎస్ఆర్ఎస్ యూత్ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతుని దినఖర్మ ఖర్చుల నిమిత్తం మృతి చెందిన నిరుపేద కుటుంబానికి తోచినంత సాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎస్ యూత్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్, యూత్ ప్రధానకార్యదర్శి తుమోజు వెంకటేష్, యూత్ సలహాదారులు నగేష్ గౌడ్, యువకులు కొంపరి అంజన్న, దొంగ్రి సంతోష్, సబ్బని నరేందర్, కిరణ్, గ్రామస్థులు యువకులు పాల్గొన్నారు.



### ప్రపంచ వన్యప్రాణి
## సంరక్షణ
### దినోత్సవ ర్యాలీ

**బెజ్జూర్ ,సెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు పాఠశాల పిల్లలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. వ న్యప్రాణులను రక్షిద్దాం, ,పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎఫ్ఆర్ఓ అబ్దుల్ ముజావీర్, డీఆర్ఓ శ్రావణ్,ఎఫ్ఎస్ఓ సంతోష్,మల్లికార్జున్ బీట్ ఆఫీసర్లు, టైగర్ ట్రాకర్లు పాల్గొన్నారు.




## వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలి

### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వైద్య శాఖ అధికారి సీతారాం





**తిర్యాని,డిసెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్**

వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలి కొమరం భీమ్ జిల్లా వైద్య శాఖ అధికారి కుమురం సీతారాం అన్నారు. బుధవారం రోజున తిర్యాని మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఆయన ఆకస్మికతనికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రి పరిసరాలతో పాటు రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సకాలంలో విద్యలకు హాజరైనప్పుడు మారుమూల గ్రామాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లా వైద్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా తిర్యాని ప్రభుత్వ ఆసుపత్రి కి సందర్శించినందుకు సిబ్బంది ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వైద్య శాఖ అధికారి సిద్ధార్థ, డీపీఫ్ ప్రశాంత్ నేషనల్ క్వాలిటీ మేనేజర్ సాయి ప్రసాదు, డీఈవో శివ డాక్టర్లు కృష్ణ, శ్రీవాణి పల్లవి, సుప్రియ, సుప్రవైజర్స్ ప్రమీల,రత్నమల కాంతలిలా వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విజేత పాఠశాలలో
## విద్యార్థుల సైన్స్ మేళ



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్‌లోని స్థానిక విజేత పాఠశాలలో బుధవారం రోజున స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులు 100 కు పైగా ప్రాజెక్టులు తయారుచేసి ఈ ప్రదర్శనలో పాఠశాల కు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకి, అతిథులకు ఆకట్టుకునే విధంగా ప్రాజెక్టులను వివరించారు. విద్యార్థులు నిత్యం క్లాసులలో నేర్చుకున్న అంశాలను అద్భుతంగా వివరించి, వారి అభ్యసనా సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా స్టూడెంట్ లెడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, విద్యార్థులకు సైన్స్, మ్యాథ్స్ మరియు అన్ని సబ్జెక్టుల పట్ల ఆసక్తి కలిగేల చేయడం చాలా మంచి పరిణామమని పాఠశాల డైరెక్టర్ మదిరే శ్రీనివాస్ తెలిపారు . విద్యార్థులు ప్రాజెక్ట్ లు చేయడానికి విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు అభినందించారు. ఇందులో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ రాజేష్, ఉపాధ్యాయులు సుధాకర్, సుస్మిత, ప్రవళిక, గౌరీ, శైలజ, నవీన, రమ, రజిత, సౌజన్య, శ్వేత, స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



### కల్యాణ లక్ష్మి
## లబ్ధిదారులకు
### చెక్కుల పంపిణీ




**బెజ్జూర్,డిసెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు,ఎమ్మెల్సీ దండే విఠల్ కళ్యాణ లక్ష్మి



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. 73 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తహసిల్దార్ భూమేశ్వర్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఎంఎల్ఏ సందర్శించి పాఠశాలలోని వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి హాస్టల్లోనే భోజనం చేశారు. మంచి నాణ్యమైన సరుకులతో భోజనాన్ని అందించాలని సూచించారు. తదనంతరం గత నెలలో ప్రాణహిత నదిలో గల్లంతై మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన ముగ్గురు యువకుల కుటుంబాలను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జెడ్పీ చైర్మన్ సిడం గణపతి, చైర్మన్ కుర్సింగా ఓంప్రకాష్,టిపిసిసి మెంబర్ అర్షద్ హుస్సేన్,కాంగ్రెస్ నాయకులు కోండ్ర జగ్గగౌడ్,నహీర్ అలి,బిజెపి నాయకులు బిక్షపతి, వసీవుల్లా ఖాన్, రాకేష్,బాలకృష్ణ,దిగంబర్,తిరుపతి పాల్గొన్నారు.



## తలమడుగు పాఠశాలలో సైన్స్ ఫెయిర్

### - పరికరాలతో ఆకట్టుకున్న విద్యార్థులు




**తలమడుగు డిసెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్:**

సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థులలో అవగాహన పెరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి వెంకట్ రావు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ను నిర్వహించడం జరిగింది ఈ ఎగ్జిబిషన్ కి విద్యార్థులు వాళ్ళ సొంతంగా తయారుచేసిన పరికరాలను సైన్స్ ఫెయిర్ లో పెట్టడం జరిగింది వచ్చిన అధికారులకు ప్రజాప్రతినిధులకు వాటిని చూపిస్తూ వాటి గురించి విద్యార్థులు చక్కటి వివరణతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ గంగన్న, బీసీ సంఘం మండల అధ్యక్షులు రవి కాంత్ యాదవ్, ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి, మురళీధర్, రాజేందర్, రాకేష్, చంద్రమ్మ, సుమలత, స్వప్న, రవీందర్ కుమార్, సంతోష్ తదితరులున్నారు.





# జిల్లాలో ప్రశాంతంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో నిర్వహించిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీస్ పాఠశాలలు ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరీక్షా విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష కొరకు జిల్లాలోని ఎంపిక చేయబడిన పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు కార్యచరణ ప్రకారంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు సన్నద్ధం చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

రోడ్డు మరమ్మత్తు

# పనుల్లో నాణ్యత ఏది

## - మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**



కెరమెరి నుండి ఆసిఫాబాద్ వెళ్లే ప్రధాన రహదారి మరమత్తు పనుల్లో నాణ్యత పాటించడం లేదని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సుజాత్ ఖాన్ అన్నారు.బుధవారం మండలంలోని ఝరి గ్రామ సమీపంలో చేపడుతున్న ప్రధాన రహదారి మరమత్తు పనులను పరిశీలించారు.ప్రభుత్వం మరమ్మత్తు పనుల కోసం నిధులు మంజూరు చేసిందని తెలిపారు.రోడ్డు అధ్వాన్నంగా మారిందని అన్నారు.మరమ్మత్తు పనులను సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షించి మరమ్మత్తు పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు.లేని పక్షంలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

---

కెజిబివిలో

# కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే, సికిల్ సెల్ పరీక్ష నిర్వహణ

## - హెచ్ ఈ ఇ ఒ పవర్ రవీందర్



**నేరడిగొండ, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్ :**

మండలం లోని కె జి బి వి.లో కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వేను నిర్వహించారు.కుష్టు వ్యాధి సర్వే కాకుండ సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించారు.హెచ్ ఇ ఒ పవార్ రవీందర్ మండలం లోని వసతి గృహాలలో ఈ సర్వేను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.సర్వే లో భాగంగానే రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.స్థానిక కె జి బి వి లో 50 మంది విద్యార్థినిలకు రక్త పరీక్షలు చేశామ్మన్నారు.స్పెషల్ ఆఫీసర్ రజిత విద్యార్థిణులకు రక్త పరీక్షలు నిర్వహించినందుకు వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.హెచ్ ఇ ఒ తో పాటు హెల్త్ సూపర్వైజర్ సంతోష్, మహిళా హెల్త్ సూపర్వైజర్ స్వర్ణ లత, హెచ్ ఏ శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఏ ఎన్ ఎం అమ్మిబాయి, హాస్టల్ ఏ ఎన్ ఎం నాగలక్ష్మి, ఆశ రజని లు ఉన్నారు.

---

సైబర్ నేరాలపై

# అవగాహన సదస్సు

## - సిఐ రమేష్



**జైనూర్ ,డిసెంబర్ 4 ,సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జైనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ రమేష్ సార్, మరియు ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్ మరియుప్రేమ్ సింగ్, విక్రమ్ సింగ్ మరియు కళాశాల సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

# యువజన అధ్యక్ష పదవిలో బద్దం పోతారెడ్డి విజయం

**నేరడి గొండ, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**



బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష బరిలో ఆన్ లైన్ ఓటింగ్ ద్వారా 786 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గెలుపు కాంగ్రెస్ కాంగ్రెస్ యువ నాయకుడు అందరిని నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు బోథ్ నియోజవర్గ కృషికి అన్ని విధాల ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సహాయ సహకార అందిస్తానని ఆయన తెలిపారు.

---

విద్యార్థులకు నాణ్యమైన

# భోజనాన్ని అందించాలి

## - తాసిల్దార్ సూర్యప్రకాష్

**తిర్యాని,డిసెంబర్ 4 ,సూర్య మేజర్ న్యూస్**



తిర్యాణి మండలంలోని మంగి గ్రామపంచాయతీలో గల ఆశ్రమం పాఠశాలను బుధవారం రోజున తిర్యాణి తాసిల్దార్ పల్లెర్ల సూర్యప్రకాష్ ఆకస్మికత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని స్టోర్ రూమ్ తో పాటు భోజనశాల భోజనాన్ని తనిఖీ నిర్వహించి అనంతరం ఆఫీస్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనాన్ని అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరుకావాలని సూచించారు. పాఠశాల ఆవరణము పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్ తాసిల్ సిబ్బంది. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

---

యోగ నిత్య జీవితములో

# ఒక భాగంగా

మార్చుకోవాలి

**బోథ్, డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలములోని మర్లపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో యోగ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.అదిలాబాద్ జిల్లాలో యోగ ఇన్స్ట్రక్టర్ల ద్వారా పాఠశాలల్లో యోగా పైన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.అందులో భాగంగా సోనాల ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ మునిగెల యోగిత విద్యార్థులకి యోగ పైన అవగాహన పిల్లలకి యోగ ఆసనాలు వేయించడం జరిగింది.విద్యార్థులకి యోగ ప్రాముఖ్యత యోగ చేయడం వల్ల కలిగే ఉపయోగాలు పిల్లలకి తెలియజేశారు.యోగ చేయడం నిత్య జీవితములో ఒక భాగం అని,విద్యార్థులకి పరీక్షల సమయములో మానసిక ఒత్తిడి తట్టుకోవడం లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర వహిస్తుంది అని విద్యార్థులు అను నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు అని విద్యార్థులకి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది తతరులు పాల్గొన్నారు.



---

చేబైంసాలో ఘనంగా

# శ్రీకాంత్ చారి వర్ధంతి

**భైంసా టౌన్,డిసెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు మాట్లాడుతూ శ్రీకాంతాచారి త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని,అలాగే ఆయన జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించి,జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మార్పణం చేసుకున్న శ్రీకాంతాచారి అమరత్వాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరదన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ బ్రహ్మణ సంఘం భైంసా పట్టణ ప్రధాన కార్యదర్శి రామోజీవార్ గంగాప్రసాద్,నాయకులు సాయినాథ్, శ్రీనివాస్,ఫారుఖ్,సచిన్,విట్టల్ సింగ్,చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సిబ్బంది కొరకు క్వార్టర్ ఏర్పాటు

**- శాసన మండలి సభ్యులు దండే విఠల్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

అటవీ సిబ్బంది కొరకు క్వార్టర్ ఏర్పాటు చేయడం జరిగిందని శాసన మండలి సభ్యులు దండే విఠల్ అన్నారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం అటవీ శాఖ కాగజ్ నగర్ డివిజన్ పెంచికల్ పేట రేంజ్ ఫ్రంట్ లైన్ సిబ్బంది కొరకు ఏర్పాటు చేసిన



క్వార్టర్ ను జిల్లా అటవీ అధికారి నీరజ్ టేబ్రివాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన



మండలి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అటవీ శాఖ సిబ్బంది సంక్షేమం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం

**- విద్యుత్ ఘాతంతో మేక మృతి**

**కెరమెరిసూర్య, మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని మజీద్ వాడలో బుధవారం పెను ప్రమాదం తప్పింది నిత్యం చిన్నపిల్లలు ఆడుకునే స్థలంలో అవార్డులో విద్యుత్ దీపాలకు అమర్చిన ఇనుప స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో ఆ వాడకు చెందిన రంజాన్ అనే వ్యక్తి మేక విద్యుత్ స్తంభానికి తాకి అక్కడికక్కడే మృతి చెందింది. అక్కడే ఉన్న యువకులు దాని గమనించి చిన్నపిల్లల్ని దగ్గరికి వెళ్లకుండా ఆపడంతో పెను ప్రమాదం తప్పింది.



# పట్టభద్రులు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోండి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్**

**మందమర్రి, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణలో త్వరలో పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటివరకు నమోదు చేసుకుని పట్టాభద్రులు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ కోరారు. బుధవారం మందమర్రి ఏరియాలోని సింగరేణి కేకే 5 గని కార్మికులను కలిసి త్వరలో జరిగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటు హక్కును ఈ నెల



9 వ తారీకు లోపు నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న



ఆయా నియోజకవర్గాల చెంది అర్హత కలిగిన వారు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అందుగుల శ్రీనివాస్, డివి దీక్షితులు, సప్పిడి నరేష్, సంజీవరావు, రవి సాగర్, శ్రీకాంత్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## నేల ఆరోగ్య పరిరక్షణపై అవగాహనలో రైతులు పాల్గొనండి

**మందమర్రి, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

ప్రపంచ నేలల ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భూసార పరీక్షా, భూసార ప్రాముఖ్యం, నేల ఆరోగ్యం రక్షణ,



నేలను కాపాడేందుకు వ్యవసాయ పాత్ర ఏముందనే విషయాలపై మండల పరిధిలోని సంగ్రోన్ పల్లి రైతు వేదికలో గురువారం ఉదయం 10 గంటలకు నేలల పరిరక్షణ విధానాలపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి మండల పరిధిలోని రైతులు పాల్గొనాలని వ్యవసాయశాఖ అధికారి ముత్యం తిరుపతి కోరారు.

# ప్రజా పాలనలో భాగంగా

## పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**తానూర్,డిసెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలంలోని మొదటి ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా తానూర్ ఎస్సై డి.రమేష్ మండలంలోని బోసి,ఝురి(బి),తానూర్,కస్తూర్బా విద్యాలయం వంటి పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ,విద్యార్థులకు ప్రజాపాలనపై,ట్రాఫిక్ నిబంధనలపై,సైబర్ క్రైమ్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అనంతరం ఎస్సై డి.రమేష్ మాట్లాడుతూ ఫోన్ వాడే ప్రతి ఒక్కరు కూడా వాట్సాప్ ద్వారా కానీ,ఆన్లైన్లో ఫోన్లో వచ్చే ఎటువంటి లింకులను ఓపెన్ చేసి బ్యాంకులో ఉన్నటువంటి డబ్బును పోగొట్టుకోవద్దని అన్నారు.బైక్ నడిపేటప్పుడు కానీ ఏదైనా వాహనం నడిపేటప్పుడు కానీ ఫోన్ మాట్లాడవద్దని తెలిపారు.గ్రామంలో




ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే 100 నంబర్ కు డయల్ చేయాలని అన్నారు.అంతేకాకుండా విద్యార్థులు ఏకాగ్రతతో,పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలేఖ్య రెడ్డి,ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై

# మహిళలకు అవగాహన కల్పించాలి

**బోథ్, డిసెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిసెంబరు ఒకటి నుంచి తొమ్మిది వరకు ప్రజాపాలన ప్రజా ఉత్సవాలు భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడనికి గురువారం అన్ని మండలాలలో స్వయం సహాయక గ్రామ సంఘాలలో మహిళా సంఘాలతో గూగుల్ మీట్ లో సమావేశాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళ అభివృద్ధి కోసం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు అమలులో భాగంగా ఇప్పటివరకు మహిళలకు అందించిన ప్రభుత్వ పథకాలు గురించి ఏజెంట్ అంశాలు పెట్టుకొని చర్చించిన అంశాలను ఒక డాక్యుమెంటరీ రూపంలో తయారు చేసి ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. ఈ సందర్భంగా పిడి డిఆర్డిఓ మాట్లాడుతూ గురువారం అన్ని మండలాలలోనీ గ్రామ సంఘాలలో మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని జిల్లా కేంద్రం నుంచి అన్ని మండలాల ఏ పిఎం




సీసీలకు గూగుల్ మీకు ద్వారా సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదేశించారు. ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 15 పథకాల పైన అవగాహన కల్పిచాలని అదేశించారు. ఈ గూగుల్ మీట్ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ఏపీడి బిట్ల గంగన్న డిపిఎమ్స్ సుగంధ హేమలత ఈ శోభారాణి, బి శోభారాణి, శేష రావు,నరేందర్ 18 మండలాల ఏపీఎంలు సీసీలు డిఆర్డిఏ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్**

**మందమర్రి, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. బుధవారం పట్టణంలోని యాపల్ 22 వార్డులోని పాత్రికేయుడు అవునూరి కుమార్ ను ఆయన పరామర్శించారు. కుమార్ తల్లి లక్ష్మి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా, పాత్రికేయులు కుమార్ గుండెపోటుకు గురై కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవలే తన నివాసానికి చేరుకోగా, విషయం తెలుసుకున్న చెన్నూరు ఎమ్మెల్యే కుమార్ నివాసంలో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, తాను అండగా ఉంటానని అతనికి ధైర్యం కల్పించి, భరోసా ఇచ్చారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజలు తమ సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అంబేద్కర్ సేన జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ నాయకులు తుంగపిండి రాజేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు



సట్ల సంతోష్, వీరన్న తుంగపిండి విజయ్, బండి శంకర్, రాచర్ల గణేష్, రాయబారపు కిరణ్, ఎండి జావిద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిప్పకుర్తి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్జాపూర్ గ్రామస్తులకు ఉచిత బీపీ,షుగర్ పరీక్షలు

**భైంసా రూరల్,డిసెంబర్ 02,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మీర్జాపూర్ గ్రామంలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల,గురుకృపా నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా బిపి,షుగర్ పరీక్షలను నిర్వహించారు. అంతేకాకుండా ఔషధ మొక్కల పరిచయము,గ్రామస్తులకు ఉచితంగా ఔషధ





మొక్కలను వితరణ చేశారు. షుగర్,బిపి వ్యాధులకు సంబంధించిన యోగ పద్ధతులను గ్రామస్తులకు వివరించారు. అనంతరం ఆరోగ్య దేవత భగవాన్ శ్రీ ధన్వంతరి జయంతిని గ్రామపంచాయతీ కార్యాలయంలో,గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాధర్,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపంచాయతి కారోబారి రాజశేఖర్,గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిర్మల్ మండలంలోని ముజ్గి గ్రామంలో పొలంబడి కార్యక్రమం

**నిర్మల్ ,డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని ముజ్గి గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో భాగంగా డ్రీమ్ సంస్థ కో ఆర్డినేటర్ చిన్నయ్య మాట్లాడుతూ పసుపు పంటలో యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించడం జరిగింది, ముఖ్యంగా ట్రైకో డెర్మా విరిడీ మరియు సూక్ష్మ పోషకాలు వేయాలని అంతర పంటలు వేసి బార్డర్ క్రాప్ లో బంతి చెట్లు పెట్టాలని తగిన మోతాదులోనే ఎరువులు వేయాలని విచ్చలవిడిగా రసాయన మందులు వాడవద్దని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి ఫోరమ్ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

# పొట్టపెల్లిలో దివ్యాంగుల సదస్సు



**నిర్మల్ డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి ఆదేశాలమేరకు లక్ష్మణచంద ప్లాన్స్ పొట్టపెల్లి గ్రామంలో అర్హులయిన 15 మంది దివ్యాంగులకు ప్రయాణములో 50% రాయితీ తో కూడిన బస్ పాసులను అందచేశారు. ఈ బస్ పాస్ పల్లెవెలుగు,ఎక్స్ ప్రెస్ బస్సులలో వినియోగించు క్లోసింగ్ బస్ పాస్ ఇంచార్జ్ టి. వి.రమణ తెలిపారు. కార్యక్రమములో సిర్గాపూర్ సాయరెడ్డి,నాగుల మారుతి రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,నరేష్ దివ్యంగులు పాల్గొన్నారు.

# కార్తీక వనభోజనాలు మానసిక ఒత్తిళ్లను దూరం చేస్తాయి

## - డిప్యూటీ ఆర్.ఎం.(మెకానిక్) ప్రవీణ్ కుమార్



**నిర్మల్ డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ నిర్మల్ డిపోలో కార్తీక వనభోజనం 2 వ రోజు ముఖ్య అథితి గా వచ్చిన ఆదిలాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోజంత కష్టపడి ఎన్నో ఒత్తిళ్లకు గురై ప్రయాణికుల మనసులు గెలుచుకొని నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అందరితో కలిసి ఆనందంగా వనభోజనాలు చేయడం ఎంతో ఆనందంగా ఆహ్లాదకరంగా ఉంటుందని ఆయన కొనియాడారు. ఉద్యోగులచే రెండవ రోజు కూడా ఆటలు ఆడించడం జరిగింది. కార్యక్రమములో నిర్మల్ డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్లు ఐ.రాజశేఖర్,నవీన్ కుమార్ ఆర్టీసీ ఉద్యోగులు వారి సతీమణులు పాల్గొన్నారు.

# జాతీయ సాధన సర్వే పరీక్షను

# రాష్ట్ర నోడల్ అధికారితో కలిసి పరిశీలించిన జిల్లా విద్యాధికారి

**నిర్మల్ డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలో జరుగుతున్న విద్యార్థుల్లోని సామర్థ్యాల ప్రగతిని అంచనా వేయడానికి ఉద్దేశించిన జాతీయ సాధన సర్వే పరీక్షను, ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రామారావు, పరీక్ష పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర నోడల్ అధికారి హరికృష్ణతో కలిసి నిర్మల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జుమ్మేరాత్ పేట్ మరియు శాంతినికేతన్ పాఠశాలలను సందర్శించి, పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 91 పాఠశాలలో 3,6,9 వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష ఉదయం 10.30 గం. ల నుండి నిర్వహించబడుతుందని, ఈ పరీక్షకు 91 మంది అబ్జర్వర్లు 136 మంది పరీక్ష నిర్వాహకులు పరీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అబ్జర్వర్లు, పరీక్ష నిర్వాహకులు కలిసి ఎటువంటి పొరపాట్లు లేకుండా నిబంధనల ప్రకారం పరీక్ష నిర్వహించాలని, అందరి సహకారంతో పరీక్షను విజయవంతం చేయడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి శ్రీ నాగేశ్వర్ రావు, నాస్ రిసోర్స్ పర్సన్ నారాయణ వర్మ, అబ్సర్వర్లు, పరీక్ష నిర్వాహకులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ పర్యటించిన

# చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్.**



క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్యాతనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల పురోగతిని సమీక్షించిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, వీరివెంట మున్సిపాలిటీ కమిషనర్ జి రాజు, ఏ ఈ అచ్యుత్, ఆర్ & బి అధికారులు, కాంట్రాక్టర్ వున్నారు. ఇటీవల మరణించిన 10వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ పనస రాజు అత్తమ్మ,కాంగ్రెస్ నాయకులు మీస కుమార్ అమ్మ, రామకృష్ణపూర్ రిపోర్టర్, ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి అధ్యక్షుడు పిలుమల్ల గట్టయ్య అమ్మ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటాలకు అంజలి ఘటించి వారి కుటుంబాలను పరామర్శించడం జరిగింది, ఈ కార్యక్రమలలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రాజు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు పోలం సత్యం, పార్వతి విజయ, శ్యామ్ గౌడ్,మెట్ట సుధాకర్,పలిగిరి కనకరాజు,కుర్సింగ వెంకటేష్,లాడెన్,ఎల్పుల సత్యం,రామ్ సాయి, బత్తుల వేణు, మస్కం సంపత్, నక్క శీను, కుదిరే రామస్వామి,సంగ తిరుపతి,సంగ రవి,లచ్చులు, కుమార్ గౌడ్, సత్యపాల్, జతిన్, బోనగిరి రవి, మల్లేష్, కుర్మ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం సభకు తరలిన ఐఎన్టీయూసీ నాయకులు



**మందమర్రి, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

పెద్దపల్లిలో బుధవారం నిర్వహించిన యువ వికాసం బహిరంగ సభకు పట్టణంలోని ఐఎన్టీయూసీ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల బోర్డు సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, మందమరి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో పెద్దపల్లిలో జరుగు లక్ష మందితో యువ వికాసం బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కాబోతున్న నేపద్యంలో మందమర్రి ఐఎన్టియుసి శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని, సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ప్రజల కొరకు పని చేసిందని, గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం పది నెలల్లో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన యువ వికాస సభలో మరో 9వేల మంది యువతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తారని తెలిపారు. ఈ సభకు వెళ్లిన వారిలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ ఏరియా కమిటీ, ఫిట్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నిర్మల్ జిల్లా హోంగార్డ్స్ సంఘం

**నిర్మల్ డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో హోమ్ గార్డ్ అధికారుల సంక్షేమం చూస్తున్నందుకు నిర్మల్ జిల్లా హోంగార్డ్ సంఘం కృతజ్ఞతలు. ప్రజా పాలన ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీకి పుష్ప గుచ్ఛం ఇచ్చి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి ఆనందాన్ని పంచుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఓ యూనిస్ అలి, హోం గార్డ్ అధికారుల ఇన్చార్జి ఆర్ ఐ రమేష్, ఆర్ ఐ లు రామ్ నిరంజన్, రామకృష్ణ, ఆర్.ఎస్ఐ లు రవి కుమార్, రాజా శేఖర్, ఎం రవి మరియు హోమ్ గార్డ్ అదికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ/ప్రతిభ కనబరచిన సంస్థల నుండి నామినేషన్లు స్వీకరణ

**నిర్మల్ డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

క్రిస్మస్ పండుగ సందర్భంగా జరపబోయే క్రిస్మస్ సంబురాలలో భాగంగా తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ, హైదరాబాద్ వారు, సెక్యులర్ రంగాలైన సామాజిక సేవ, వైద్య సేవలు, విద్య, సాహిత్యం, కళలు, క్రీడలు వంటి తెలిపిన రంగాలల్లో గత 10 సం,, ల పై బడిన ఉత్తమ సేవ/ప్రతిభ కనబరచిన వ్యక్తులు అర్హులు అలాగే 30 సం,,ల పైబడిన సామజిక, విద్య, వైద్య రంగాలలో ఉత్తమ సేవ/ప్రతిభ కనబరచిన సంస్థల నుండి నామినేషన్లు స్వీకరణ కొరకు ఆఖరు తేదీ:05.12.2024.నామినేషన్ ఫారాలు www.tscmfc.in నుండి దిగుమతి చేసుకోవచ్చు. పూర్తి చేసిన నామినేషన్లు జిల్లా అల్ప వర్గాల సంక్షేమ కార్యాలయము, రూమ్ నం, ఎఫ్ 3, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్, నిర్మల్ నందు, తేది:05.12.2024 సాయంత్రం 5:00 గంటల లోపు సమర్పించవలెను. ఇతర వివరములకు జిల్లా కార్యాలయము లేదా రాష్ట్ర ప్రధాన కార్యాలయము,హైదరాబాద్ ఫోన్ నెం: 040-23391067 సంప్రదించగలరు.

# ఈ నెల 6న బహిరంగ విచారణ..జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ వారు వెనుకబడిన తరగతుల కులములు, కుల సంఘాల ప్రతినిధుల నుండి స్థానిక సంస్థల వారిగా కల్పించవలసిన రిజర్వేషన్ల విషయంలో ఆసక్తి గల అభ్యర్థుల నుండి సమర్పణలు, అభ్యర్థనలు, ఆక్షేపణలు స్వీకరించేందుకు ఈ నెల 6వ తేదీ ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బి.సి. కులస్తులు, బి.సి. కుల సంఘాల నాయకులు ఈ బహిరంగ విచారణకు హాజరై తమ సమర్పణలు, అభ్యర్థనలు, ఆక్షేపణలు, సలహాలను సమర్పించాలని తెలిపారు.